సౌదీ అరేబియాలో చిక్కుకుపోయిన వ్యక్తి నగరానికి..

శంషాబాద్ రూరల్,అక్టోబర్ 1 : సౌదీ అరేబియాలో చిక్కుకున్న తెలంగాణకు చెందిన ఒంటెల కాపరి రాథోడ్ నామ్‌దేవ్‌ను అధికారులు మంగళవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తీసుకువచ్చారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా అయన స్వగామానికి తీసుకువెళ్లారు. కుటుంబ సభ్యులు వారికి ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాధితుడు రాథోడ్ నామ్‌దేవ్ మాట్లాడుతూ.. తాను కొంతకాలం నుంచి సౌదీ అరేబియాలో ఒంటెల కాపరిగా పనికి కుదిరిన నుంచి .. సరైన సమయానికి నీళ్లులేవు, భోజనం లేదు, ఒంటరిగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నానని తెలిపారు. తన సమస్యను కుటుంబ సభ్యులకు వివరించగా.. వారు అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో.. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకుకు తీసుకువచ్చినట్లు తెలిపారు.

ఫ్యాషన్ ఎగ్జిబిషన్..

ఖైరతాబాద్, అక్టోబర్ 1 : దేశంలోని వివిధ నగరాలకు చెందిన మహిళా వ్యాపారవేత్తలు, ఫ్యాషన్ డిజైనర్లను ప్రోత్సహిస్తూ బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణలో ఏర్పాటు చేసిన సూత్ర ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌ను సామాజికవేత్త సుశీల బొకాడియా ప్రారంభించారు. 25 వేలకు పైగా ఆధునిక, సంప్రదాయ వస్త్ర, చేనేత, చేతి వృత్తులను 70 స్టాళ్లలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నమిత జైన్, మమత గుప్తా, పాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఆ సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలి

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 1 : ఆశ వర్కర్లను వేధిస్తున్న సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు పెద్దషాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆందోళనకు చేశారు. ఆ తర్వాత డాక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా నాయకుడు మల్లేశ్, ఆశ వర్కర్లు సునీత, సునంద, మంజుల, నవనీత, రెహన పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు

సోమాజిగూడలోని రాజ్‌భవన్ హైస్కూల్‌లో బతుకమ్మ సంబురాలు వేడుకగా జరిగాయి. ఈ నెల 2 నుంచి సెలవులు ఉండడంతో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయంగా వివిధ రూపాల్లో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను కొలుస్తూ ఆడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, కరుణశ్రీ, ఉపాధ్యాయురాలు సునీత, లత, వైశాలి, అశ్విని, రజిత, నీలిమ, వాణి పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

– ఖైరతాబాద్, అక్టోబర్ 1

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, టీఎన్‌జీవోస్ కాలనీలోని పయోనీర్ కాన్సెప్ట్ స్కూల్‌లో మంగళవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు తీరొక్కపూలతో బతుకమ్మలను తయారు చేసి బతుకమ్మ ఆడారు. స్కూల్ చైర్మన్ ప్రమోద్‌రెడ్డి , కరస్పాండెంట్ ప్రవీణ్ పాల్గొన్నారు.

రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లిలో హెచ్ఆర్‌డీసీఎల్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 1: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్ లిమిటెడ్ (హెచ్ఆర్‌డీసీఎల్) అధికారులతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూ.200.25 కోట్లతో శంషాబాద్, నార్సింగి మున్సిపాలిటీల్లో చేపట్టే రోడ్డు పనులపై చర్చించారు. శంషాబాద్ రైల్వే క్రాసింగ్ నుంచి ధర్మగిరి వరకు రూ.60కోట్లతో సీసీ రోడ్డు పనులు, శంషాబాద్ బస్టాప్ నుంచి వయాసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ రాళ్లగూడ వరకు రోడ్డు పనులకు రూ.48 కోట్లు, ఎన్ఎచ్-44 తొండపల్లి జంక్షన్ నుంచి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వరకు, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల నుంచి ఓఆర్ఆర్ సర్వీస్ లింకు రోడ్డు పనుల కోసం రూ.13 కోట్లు, నియో పోలీస్ లేఔట్ కోకాపేట్ నుంచి పైపులైన్ లింక్ రోడ్డు రూ.35కోట్లతో, లింకు రోడ్డు కనెక్టింగ్ బీరప్ప దేవాలయం నుంచి పైపులైన్ రోడ్డు వరకు రూ.8.25 కోట్లతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్‌డీసీఎల్ డీఈ విజయకుమార్, ఏఈ విక్రమ్, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమంత్‌రావు, ఏఈ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాలను ఆగం చేయొద్దు

హైకోర్టు లీగల్ సెల్ అడ్వకేట్ లలితారెడ్డికి దస్తావేజులు అందజేస్తున్న పేదలు, బీఆర్ఎస్ నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 1: మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నదని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు గుర్రంపల్లి యాదగిరి, పాశం నరేందర్‌రెడ్డిలు అన్నారు. అత్తాపూర్ డివిజన్, భరత్‌నగర్ కాలనీలోని మూసీ పరీవాహక ప్రాంత నివాస బాధితులకు సంబంధించిన డాక్యుమెంట్లను మంగళవారం హైకోర్టు లీగల్ సెల్ అడ్వకేట్ లలితారెడ్డికి అందజేశారు. ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా చట్టబద్ధంగా స్థలాలుకొని అందులో నిర్మాణాలు చేసుకున్న పేదల ఇండ్లను కూల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం విఫలయత్నం చేస్తుందన్నారు. వీటిని తిప్పికొట్టేందుకు న్యాయస్థానం అండ పేదప్రజలపై ఉండాలన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పేద ప్రజలకు అండగా ఉంటూ.. వారి సమస్యల పరిష్కారం కోసం తామంతా ముందుండి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్, భరత్‌నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

కేటీఆర్ కాన్వాయ్‌పై దాడి హేయమైన చర్య

దాడిని ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 1 : ఇటీవల హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చివేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారిలో కొంత ధైర్యం నింపాలనే లక్ష్యంతో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మూసీ పరీవాహక ప్రాంతాల్లో పర్యటించడానికి వెళ్తుండగా కొందరు కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక కాన్వాయ్‌పై దాడి చేశారని, ఈ దాడికి సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్లు బుర్కుంట సతీశ్, మంచర్ల మోహన్‌రావులు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకులపై దాడులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగ్గిన బుద్ధిచెప్పుతారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఇలా ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులు చేస్తే ప్రజల మధ్యకు ఎలా పోయేవారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాప్రతినిధులపై దాడులు చేస్తున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని విమర్శించారు. ఇలాంటి దాడులను అన్ని పార్టీల నాయకులు ఖండించాని కోరారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్

రాజేంద్రనగర్ ,అక్టోబర్ 1 : : మూసీ బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడిచేయడం హేయమైన చర్య అని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నేత పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ.. గోల్నాక మూసీ బాధితులను పరామర్శించడానికి వెళ్తుండగా ముషీరాబాద్‌లో కేటీఆర్ కారును కాంగ్రెస్ నేతలు అడ్డుకుని దాడిచేయడం దారుణమన్నారు. ఎన్ని దాడులు, కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నేత పోరెడ్డి ధర్మారెడ్డి



నగల కోసం గృహిణి హత్య..

యూసుఫ్‌గూడ నవోదయ కాలనీలో ఘటన

జూబ్లీహిల్స్, అక్టోబర్ 1: యూసుఫ్‌గూడ నవోదయ కాలనీలో దొంగతనానికి వచ్చిన వ్యక్తి బంగారు నగల కోసం ఓ మహిళను హత్య చేశాడు. ఈ సంఘటన జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నవోదయ కాలనీలో ప్లాట్ నంబర్ 36 లో సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి చొరబడి డబ్బు, నగల కోసం మల్లు సుధారాణి (44) అనే గృహిణి గొంతు కోసి హత్య చేశాడు. ఆ సమయంలో మహిళ భర్త, ఆర్ఎంపీ వైద్యుడైన ఉమా మహేశ్వర రావు ఎల్లారెడ్డిగూడలోని క్లినిక్‌లో ఉండగా, ఇద్దరు పిల్లలు స్కూల్ నుంచి వచ్చి ట్యూషన్‌కు వెళ్లారు. పిల్లలు ట్యూషన్ నుంచి వచ్చి చూడగా తల్లి రక్తపు మడుగులో ఉండడంతో స్థానికుల సాయంతో తండ్రికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు రంగంలోకి దిగి దార్యాప్తు చేపట్టారు. హత్య జరిగిన ఇంట్లో కానీ.. అపార్ట్‌మెంట్‌లో కానీ సీసీ టీవీలు లేవు. చుట్టుపక్కల వాళ్ళు ఏర్పాటుచేసుకున్న సీసీ టీవీ ఫుటేజీలో ఒక వ్యక్తి ఒక చిన్న పెట్టెతో రోడ్డుపై వేగంగా వెళ్తుండడాన్ని పోలీసులు గుర్తించారు. హత్య జరిగిన వెంటనే సోమవారం రాత్రి పోలీసు జాగిలాలతో, క్లూస్ టీమ్‌తో రంగంలోకి దిగారు. నిందితుడు గ్లౌస్ ధరించి దొంగతనానికి రావడం.. సీసీ టీవీలు కూడా లేకపోవడంతో వెంటనే కేసులో పురోగతి సాధించలేకపోయారు. అయితే మృతురాలు భర్త ఇంట్లో సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని ఫిర్యాదు చేయడంతో పాటు సదరు ఇంట్లో బీరువాలు లేకపోవడంతో గృహిణి ఆ బంగారు ఆభరణాలు ఆ చిన్న పెట్టలోనే దాచిఉంచడంతో దుండగుడు మహిళను హత్యచేసి వాటితో ఉడాయించినట్లు పోలీసులు భావించారు. జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులను త్వరలోనే పట్టుకుంటాం

మహిళ హత్యకు పాల్పడిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి వెల్లడించారు. నిందితుడు ఎలాంటి ఆధారాలు లేకుడా చేతులకు గ్లౌజ్‌లు వేసుకోవడం.. సీసీ టీవీలతో పాటు ఆ ఇంట్లో ఎవరూ లేరని నిర్ధారించుకుని దొంగతనానికి పాల్పడి ఉండవచ్చని తెలిపారు.

గడువు ముగిసిన ఆహార పదార్థాల రీసైక్లింగ్.. ఇద్దరి అరెస్టు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 1: గడువు ముగిసిన ఆహార పదార్థాలను రీసైక్లింగ్ చేస్తున్న ఇద్దరు నిందితులను మంగళవారం అరెస్టు చేశారు. శంషాబాద్ ఆర్‌జీఐఏ ఇన్‌స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని సిఫ్లేక్స్ సమీపంలో శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్ పేరుతో గడువు ముగిసిన ఆహార పదార్థాలను తీసుకొచ్చి, తిరిగి రిసైక్లింగ్ చేసి విక్రయిస్తున్నారన్న సమాచారంతో శంషాబాద్ ఎస్‌వోటీ, ఆర్‌జీఐఏ పోలీసులు కలిసి దాడులు నిర్వహించారు. అక్కడ గడువు ముగిసిన సాసు, పసుపు పౌడర్‌ను మరోసారి రీసైక్లింగ్ చేసి విక్రయిస్తున్నారని గుర్తించారు. రూ.24,500 విలువజేసే వస్తువులు స్వాధీనం చేసుకొని, నిందితులు బేగంబజార్‌కు చెందిన శ్రీరామ్ తివారీ, శివరాంపల్లికి చెందిన రాజేశ్ ఉపాధ్యాయను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీసీ కులగణన చేసేందుకు చర్యలు తీసుకోవాలి

హిమాయత్‌నగర్, అక్టోబర్ 1: రాష్ట్రంలో బీసీ కులగణన చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని సమాఖ్య రాష్ట్ర కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. బీసీ కులగణన చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. కులగణన చేయకపోవడం వల్ల బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థికంగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగిళ్ల జోజీ, నేతలు చుక్కయ్య, నరసింహా రావు, మల్లేశ్ పాల్గొన్నారు.

బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు

జూబ్లీహిల్స్, అక్టోబర్ 1 : బతుకమ్మ పండుగ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా అధికారులను ఆదేశించారు. మంగళవారం యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కులోని నీటి కొలనుతోపాటు పార్కులో చేపడుతున్న ఏర్పాట్లను ఇంజినీరింగ్, శానిటేషన్, యూబీడీ, ఎంటమాలజీ విభాగాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్‌కుమార్, డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు, ఏఎంఓహెచ్ డాక్టర్ సాల్మన్, యూబీడీ సూపర్‌వైజర్ మహమ్మద్ అలీ, ఎంటమాలజీ ఏఈ సావిత్రి, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సత్కారం ...

హిమాయత్‌నగర్,అక్టోబర్1 : నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన వెంకటేశంను మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌలి కలిసి పూలబొకేను అందించి శాలువతో సత్కరించారు.

అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో బంగారు పతకం

ఖైరతాబాద్, అక్టోబర్ 1 : అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో నగరానికి చెందిన లింగంపల్లి శ్రీకాంత్ బంగారు పతకాన్ని సాధించారు. ఇటీవల గోవాలోని మపూసా స్టేడియంలో వీఫా ఓపెన్ తైక్వాండో ఇంటర్నేషనల్ చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో భారత్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, నేపాల్, శ్రీలంక, ఘనా దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. నేరేడ్‌మెట్‌కు చెందిన శ్రీకాంత్ కురిగి 82 కేజీల విభాగంలో బంగారు పతకం, పున్సే విభాగంలో రజత పతకం సాధించారు. ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్‌గా ఉన్న శ్రీకాంత్ ది షీల్డ్ తైక్వాండో అండ్ సెల్ఫ్‌డిఫెన్స్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ లో కోచ్,క్రీడాకారుడిగా పనిచేస్తున్నారు.

వ్యక్తిత్వ వికాసంతోనే విజయాలు

హిమాయత్‌నగర్,అక్టోబర్1: పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చుకుంటే ఏ రంగంలోనైనా అద్భుతమైన విజయాలు సాధించవచ్చని టాలెంట్ అక్వీషన్ స్పారిటీ హెచ్ఆర్ జి.కె.చైతన్య కుమార్ అన్నారు. అవంతి పీజీ కాలేజీ ఫైనలియర్ విద్యార్థుల ఫెర్‌వెల్ ఉత్సవాలు మంగళవారం నారాయణ గూడలోని తాజ్ మహాల్ హోటల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యలో ప్రతిభ చాటి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఆధునిక వస్త్ర ధారణతో ముస్తాయిమైన విద్యార్థినులు ర్యాంప్‌పై హోయలొలికించారు.విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. రావు, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు

ఊరెళ్తున్నారా..జర భద్రం..!

దొంగలు పడకుండా జాగ్రత్తలు తీసుకోండి.. ఊరెళ్లే ముందు సమాచారమిస్తే పెట్రోలింగ్ పెంచుతాం : పోలీసులు

వెంగళరావునగర్, అక్టోబర్ 1: దసరా పండగ కోసం ఊరెళ్తున్నారా.. అయితే జర జాగ్రత్త.. దొంగలకు ఇప్పుడు పండగే.. తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసే దొంగల బారినపడకుండా అప్రమత్తంగా ఉండకపోతే ఇల్లంతా గుల్ల చేసేస్తారు.. బంగారం, వెండి నగలు, డబ్బు విలువైనవి ఇంట్లో వదిలివెళ్లకూడదు. దొంగలు పడకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి తెలంగాణ పల్లెలు, ఆంధ్రా ప్రాంతానికి చెందిన కుటుంబాలు ఊరెళ్తుంటాయి. ఈ క్రమంలో ఎస్ఆర్‌నగర్ , మధు రానగర్ పోలీసుస్టేషన్‌ల పరిధిలోని బస్తీలు, కాలనీల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

గస్తీ ముమ్మరం..

ఊరెళ్లే ముందు పోలీసులకు సమాచారమిస్తే గస్తీని ముమ్మరం చేస్తాం. పెట్రోలింగ్, రక్షక్ పోలీసులతో నిఘాను పెంచుతాం. పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంటుంది. దొంగలు ఇంట్లోని సొత్తు కాజేయకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి. ఇంటికి నాణ్యమైన తాళం వేసుకోవాలి. ఇంటిని కనిపెడ్తూ ఉండాలని చుట్టుపక్కల వారికి చెప్పాలి. స్థానిక పోలీసులకు చెప్తే ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ నిఘా పెంచే అవకాశముంటుంది. ఇంట్లో, వరండాలో లైట్లు వెలిగేలా చూసుకోవాలి.

– శ్రీనివాస్ , మధురానగర్ సీఐ

ఇంట్లో నిరంతరం లైట్లు వెలగాలి..

ఇంట్లో నిరంతరం లైట్లు వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో లైట్లు వెలుగుతుంటే .. వ్యక్తులు ఉన్నారని దొంగలు భావించే అవకాశం ఉంటుంది. తలుపులకు వేసే తాళాలు బయటకు కనిపించకుండా డోర్ కర్టెన్లు వేసుకోవాలి. బైక్‌లకు లాక్‌తో పాటు వీల్ లాక్ వేసుకోవడం మంచిది. ఇంటి వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని.. సెల్‌ఫోన్‌కు అనుసంధానం చేసుకోవాలి. వాచ్‌మన్లు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలి. కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే వారి పేర్లు, ఫోన్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాలి. అర్ధరాత్రి 12 నుంచి తెల్లవారుజామున 5 గంటల మధ్య చోరీలు జరిగే అవకాశం ఉంటుంది. ఆ సమయాల్లో వాచ్‌మన్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించాలి. డబ్బు, నగదు వెంట తీసుకెళ్తే మంచిది. తాళం వేసినప్పుడు ఆ తాళం సరిగ్గా ఉందా..లేదో పరిశీలించుకోవాలి. దొంగలు ప్రధాన ద్వారం నుంచి కాకుండా దొడ్డిదారి వైపు నుంచి కూడా వచ్చే ఆస్కారం ఉంటుంది. ఇంట్లోని అన్నీ తలుపుల్ని మూసేయాలి. ఇంటి తలుపులకు డోర్ కర్టెన్లు వేసుకోవాలి. పోలీసుల తో పాటు..కాలనీల పెద్దలకు కూడా చెప్తే చోరీలు జరగకుండా జాగ్రత్తలు తీసుకునే వీలుంటుంది.

– శ్రీనాథ్ రెడ్డి, ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్

శంషాబాద్ పట్టణంలో 2కే రన్

స్వచ్ఛతా హీ సేవా– 2024లో భాగంగా మంగళవారం శంషాబాద్ పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ సుష్మారెడ్డి హాజరై.. యువకులు, విద్యార్థులు, అధికారులతో కలిసి రన్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ సుమన్‌రావు, పలువురు విద్యార్థులు, వార్డు అధికారులు, బిల్ కటెక్టర్లు , తదితరులు పాల్గొన్నారు.

– శంషాబాద్ రూరల్, అక్టోబర్ 1

పూల సాగులో సస్యరక్షణ చర్యలు

జాప్యం చేస్తే అపార నష్టం : పూల విభాగం హెడ్ డాక్టర్ జ్యోతి

వ్యవసాయ యూనివర్సిటీ, అక్టోబర్ 1 : పూల సాగులో తగు సస్యరక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని, లేకపోతే అపార నష్టం జరిగే అవకాశం ఉందని కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పూల విభాగం అధిపతి, సీనియ ర్ సైంటిస్టు డా. గాదె జ్యోతి రైతులకు అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, ప్రస్తుత ఎండలకు వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎక్కువగా బంతి, చామంతిపై చీడపీడలు, తెగుళ్ల బెడద అధికంగా ఉందని, వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా బంతి , చామంతిలో ప్రస్తుతం తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అక్టోబర్ నుంచి దసరా, దీపావళి, తదితర పండుగలు రావడంతో పూలకు అధిక డిమాండ్ ఉంటుందని సూచించారు. ప్రస్తుతం బంతిలో వేర్లు కుళ్లి మొక్కలు చనిపోతున్నాయని ,నివారణకు కాప్టాన్ 1గ్రా. లేదా కార్బెండజిమ్ 2.5 గ్రా. కలిపి పిచికారి చేయాలి. ఆకు మచ్చ తెగులు అధికంగా కనిపిస్తే నివారణకు మాంకోజెబ్ 2గ్రా. లేదా 1గ్రా.హెక్సాకొనజోల్ తగు మోతాదు నీటిలో కలిపి పిచికారి చేయాలి. తేమ ఎక్కువగా ఉన్న చోట మొగ్గ తెగుళ్లు కనిపిస్తే.. నివారణకు డైఫెన కొనజోల్ 5 మి.లీ లేదా , 1 గ్రా. టెబ్యూకొనజోల్ తగు మోతాదు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు చామంతిలో ఆకు మచ్చ తెగుళ్లు కనిపిస్తున్నాయి. ఆకు, పూలపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడ్డాయి. నివారణకు కార్బండిజిమ్ 1.5 గ్రా తగు మోతాదు నీటిలో కలిపి పిచికారి చేయాలి. తెగులు సోకిన ఆకులను వెంటనే తొలగించాలని డా. జ్యోతి రైతులకు సూచించారు.

తెగులుసోకి వాడిన బంతి

అత్తమ్మా..అర్జంట్‌గా రూ.50వేలు పంపు

బంధువులా ఫోన్‌లో మాట్లాడి వృద్ధురాలికి బురిడీ

వెంగళరావునగర్, అక్టోబర్ 1: అత్తమ్మా ఎలా ఉన్నావంటూ ఆప్యాయంగా ఫోన్‌లో పలకరించాడు... అవసరానికి అర్జంట్‌గా రూ.50 వేలు గూగుల్ పే ద్వారా పంపించు అని అడిగేసరికి తన బంధువేమోనని భావించి కాదనలేకపోయి.. ఆన్‌లైన్ ద్వారా పంపించింది. ఆ తర్వాత సైబర్ మోసగాడి బారినపడి డబ్బు పోగొట్టుకున్నానని గ్రహించిన ఆ వృద్ధురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం ..రహ్మత్‌నగర్ కు చెందిన నిర్మలాదేవికు గత నెల 29న ఓ అగంతకుడు ఫోన్ చేశాడు. అత్తమ్మా అని తెలుగులో ప్రేమగా ఫోన్‌లో పలకరించాడు. బ్యాంకు సర్వర్ డౌన్ ఉందని.. రూ.50వేలు గూగుల్ పే చేయాలని కోరాడు. దీంతో అతను తన బంధువేనని భావించిన నిర్మలాదేవి ఆన్‌లైన్ ద్వారా రూ.50వేలు పంపించింది. ఆ తర్వాత డబ్బులు అందాయా అని బంధువుకు ఫోన్ చే యగా..తాను డబ్బు అడగలేదని చెప్పడంత